



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జూలై 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## నదీ జలాల విషయంలో ఏపీతో చర్చించొద్దా?

ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

నదీ జలాల విషయంలో భారత్-పాకిస్తాన్ మధ్యే చర్చలు

కృష్ణా, గోదావరి జలాలపై మేం చర్చిస్తే తప్పేంటి?

గతంలో చంద్రబాబుతో కేసీఆర్, హరీశ్‌రావు చర్చించలేదా?

కేంద్రం చర్చకు పిలిస్తే ఢిల్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కు రావాలా?

నీళ్ల ద్రోహి కేసీఆరే.. పదేళ్లలో కృష్ణాలో 1200 టీఎంసీలు పోనిచ్చిండు

కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధం.. కొట్లాట నా చివరి అస్త్రం

కేంద్రంతోపాటు ఏపీతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం

కేటీఆర్‌ది గంజాయి బ్యాచ్ .. సెప్టెంబర్ లోగా స్థానిక ఎన్నికలు

రెండేళ్ల తర్వాతే నామినేటెడ్ చైర్మన్ల నియామకం ఉంటుందని వెల్లడి

**సినిమాల్లో విలన్లను ఆఖర్లో చంపుతారు.. 'కాళేశ్వరం' విషయంలోనూ మెల్లగా అరెస్టులు**

న్యూఢిల్లీ: 'నదీ జలాల విషయంలో భారత్-పాకిస్తాన్ మధ్యే చర్చలు జరుగుతున్నాయి. నీటి పంపకాలపై రెండు దేశాలు మాట్లాడుకుంటున్నాయి. అలాంటప్పుడు కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించిన అంశాలపై పొరుగు రాష్ట్రంతో మేం చర్చిస్తే తప్పేంటి. నదీ జలాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో చర్చలే వద్దన్న తరహాలో బీఆర్ఎస్ మాట్లాడటం విడ్డూరంగా ఉంది. 2015%-%16లో చంద్రబాబునాయుడుతో చర్చలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ వెళ్లలేదా? ఇప్పుడు మేము వెళితేనే నొప్పొచ్చిందా?. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు కొనసాగాలి. మేము రాజకీయంగా బతకాలన్నది వారి కోరిక. అందుకే మా భేటీపై అక్కసు వెళ్లగక్కుతున్నారు. కేంద్రంతో కలిసి పనిచేసేందుకు కూడా మాకెలాంటి అభ్యంతరం లేదు. నేనెవరికీ భయపడను. కేవలం సిస్టమ్‌కు మాత్రమే భయపడే వ్యక్తిని. నా ప్రాధాన్యత రాష్ట్రం. సమస్య ఉంటే చర్చలతో పరిష్కరించుకుంటా. కొట్లాట నా చివరి అస్త్రం. ఇదే ధోరణిలో కేంద్రంతో పాటు పక్క రాష్ట్రం ఏపీతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాం. కొట్లాడుకుంటూ పోతే పాలకులకు కాదు, ప్రజలకు నష్టం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. నదీ జలాల అంశంపై కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన సీఎం గురువారం తన అధికారిక నివాసంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పలు అంశాలపై వివరంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే..

**కేసీఆర్ రాజకీయ ప్రత్యర్థి మాత్రమే..**

కేంద్ర జలశక్తి మంత్రి వద్ద సమావేశంలో బనకచర్లపై చర్చ జరగలేదు. జలశక్తి శాఖ తన ప్రకటనలో కూడా అదే చెప్పింది. ఆ భేటీ భవిష్యత్ కార్యాచరణకు రోడ్‌మ్యాప్ వంటిది. మేం పూర్తిగా కేంద్రానికి సహకరిస్తాం. వారి సహకారం తీసుకుంటాం. కలిసి పనిచేస్తాం. నిధులైనా, అనుమతులైనా అడగకపోతే ఎవరూ ఇవ్వరు. కాబట్టి అడిగి తీసుకుంటాం. కేంద్రం పిలిస్తే మీరెందుకు వెళ్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర పిలిస్తే ఢిల్లీకి రాకుండా, ఫాంహౌస్‌కు రావాలా? కేంద్రం వద్ద వాదన వినిపించకుండా, ఫాంహౌస్‌లో వాదించాలా? కేసీఆర్‌తో నాకు ఎలాంటి శత్రుత్వం లేదు,

(మిగతా 2వ పేజీలో)



## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపండి

కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వండి

ఖాజీపేట రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయండి



## చంద్రబాబు స్క్రిప్టు.. రేవంత్ చిలక పలుకు

తెలంగాణను చంద్రబాబుకు గురుదక్షిణగా ఇచ్చిన సీఎం

ఢిల్లీలో తెలంగాణ జలాలను ఏపికి తాకట్టు పెట్టారు

పిరికిపందలా ఢిల్లీకి వెళ్లి చిట్‌చాట్‌లతో నాపై దుష్ప్రచారం

నాపై డ్రగ్స్ కేసు ఉన్నట్లు దమ్ముంటే నిరూపించు

రేవంత్.. క్షమాపణ చెప్పకుంటే తీవ్ర పరిణామాలు : కేటీఆర్

సిరిసిల్ల: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తొత్తుగా మారారని, తెలంగాణ ప్రయోజనాలను గురుదక్షిణగా తాకట్టు పెట్టేందుకు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు విమర్శించారు. ఇక్కడ మాట్లాడుతున్న చిలుక రేవంత్‌రెడ్డి అయితే పలుకులు మాత్రం చంద్రబాబువని మండిపడ్డారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు దశాబ్దాలుగా జరిగిన జలదోపిడీ ఒక ఎత్తయితే సీఎం రేవంత్‌రెడ్డి కోవర్టుగా మారి ఢిల్లీలో బుధవారం తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టడం ఒక ఎత్తు అని ధ్వజమెత్తారు. బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చ పెడితే సమావేశానికే వెళ్లను అని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఎలా మీటింగ్‌కు పోయారని ప్రశ్నించారు. అసలు ఆదిత్యనాథ్‌ను సాగునీటి సలహాదారుగా పెట్టుకోవడమే పెద్ద తప్పు అన్నారు. కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వొద్దని అడ్డుకున్నదే చంద్రబాబు నాయుడు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ రైతుల హక్కులను కాపాడడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉన్నారని స్పష్టం చేశారు. బనకచర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే మరోసారి ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతుందని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చంద్రబాబు కనుసన్నల్లో నడుస్తోందని, తెలంగాణ జలవనరులను దోపిడీ చేయాలని చూస్తున్నారని

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ హక్కులను బాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారు: కవిత

2లో



## బండి సంజయ్‌కు సిట్ నోటీసులు



## హైదరాబాద్‌లో పలు చోట్ల కుండపోత

## జనం దృష్టి మళ్లించడానికే కెటిఆర్‌పై ఆరోపణలు

**::: మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు**



హైదరాబాద్:బనకచర్ల పైన నగ్నంగా దొరికిపోయిన సిఎం రేవంత్‌రెడ్డి, విషయాన్ని పక్కదారి పట్టించేందుకు తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ఎజెండాలో ఉన్నదని ఎపి మంత్రి చెబితే, రేవంత్ రెడ్డి ఏమో బనకచర్ల అసలు చర్చకు రాలేదని అం టున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి చీకటి బాగోతం కప్పిపుచ్చుకునేందుకు బజారులోని చెత్త అంతా మీడియా ముందు ఉంచారని అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం హరీష్‌రావు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మా ట్లాడారు. ఈ సందర్భంగా కెటిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కెటిఆర్ సవాల్ విసిరితే చర్చకు రాని రేవంత్‌రెడ్డి డ్రగ్స్, గంజాయి అంటూ మోకాళుకు బోడి గుండుకు ముడి పెట్టే

(మిగతా 2వ పేజీలో)

## ఓఆర్ఆర్ లోపల కల్లు దుకాణాలు బంద్!

సొసైటీల పరిధిలో 454 దుకాణాల ఎత్తివేత, టీఎఫ్‌టీ లైసెన్సులు రద్దు

ఎక్సైజ్ శాఖ నుంచి నివేదికలు తెప్పించుకున్న ప్రభుత్వం?

కల్తీ కల్లును అరికట్టడానికి అధికార యంత్రాంగం సూచన!



హైదరాబాద్: కల్లుపై నిషేధాన్ని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి మొత్తం ప్రాంతాన్ని చేర్చాలని ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఎక్సైజ్ శాఖ నుంచి పూర్తి వివరాలను తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ కల్లు దుకాణాలకు అవసరమైన చెట్లు లేకపోవడం వల్ల వ్యాపారులు అల్ప్రాజోలమ్ వినియోగించి కల్తీ కల్లు తయారు చేస్తున్నట్లు అధికారవర్గాలు కూడా వెల్లడిస్తున్నాయి. ఈ మధ్య కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి 10 మంది మరణించడం ఎక్సైజ్ శాఖను కుదిపేసింది. ఈ వ్యవహారంలో కొందరు అధికారులపై చర్యలు తీసుకున్నా.. కల్తీ కల్లు కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తప్పదన్న నిశ్చితాభిప్రాయానికి ప్రభుత్వం వచ్చినట్లు ఎక్సైజ్ వర్గాలు వెల్లడించాయి. ఔటర్ రింగ్ రోడ్డులోపల ఎన్ని దుకాణాలు ఉన్నాయ న్న సమాచారంతో పాటు దానిపై ఆధారపడి ఉన్న వారి వివరాలను కూడా అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు

(మిగతా 2వ పేజీలో)

# అతిధుల కోలాహలం మధ్య బండారు ధన్వీర్ సాయి జన్మదిన వేడుకలు

## హాజరైన కలసపాటి డెవలపర్స్ సిఎండి రామకృష్ణారావు

## బండారు ధన్వీర్ సాయిని ఆశీర్వదించిన బంధుమిత్రులు ప్రముఖ రియాల్టర్స్







ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ఎల్ బి నగర్ లో ప్రముఖ రియాల్టర్, కలసపాటి డెవలపర్స్ డైరెక్టర్ బండారు మనుదీప్-సంతోష కుమారుడు బండారు ధన్వీర్ సాయి 3 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, బంధుమిత్రులు, కాలనీ సభ్యులు కుటుంబ సమే తంగా హాజరై బండారు ధన్వీర్ సాయిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలసపాటి డెవలపర్స్ సిఎండి రామకృష్ణారావు హాజరై బండారు ధన్వీర్ సాయి చిరు కానుక లను అందించి ఆశీర్వదించారు, పుట్టినరోజు కార్యక్రమంలో కలసపాటి డెవలపర్స్ మార్కెటింగ్ డైరెక్టర్స్ శ్రీను, జిశాన్ పటేల్ ఎల్లేష్, రమేష్, దేవుడు నాయుడు రాము తదితరులు పాల్గొన్నారు

### జన్మదిన వేడుకకు
### హాజరైన ప్రముఖ రియాల్టర్స్, పాత్రికేయులు

బండారు ధన్వీర్ సాయి జన్మదిన వేడుకకు హాజరై చిరు కానుకలు అందించి ఆశీర్వదించిన ప్రముఖ రియాల్టర్ గుండగోని మధు గౌడ్, కత్తుల రాంబాబు, బి మధు, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కనపల్లి వీరయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# నమ్మబలికి తెలంగాణను బలిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్

## బనకచర్లపై చంద్రబాబుకు సవాళ్లు విసిరి, ఢిల్లీలో జరిగిన చర్చల్లో లొంగిపోయిండు

## తెలంగాణ ప్రయోజనాలను ఆంధ్రకు తాకట్టు పెట్టిండు:

## రేవంత్ రెడ్డికి, చంద్రబాబు నాయుడికి మధ్య అర్ధరాత్రి జరిగిన చీకటి ఒప్పందం ఏంటి?


## రేవంత్ రెడ్డి అసలు ఎజెండాలో ఆ అంశమే లేదని అబద్ధాలు మాట్లాడుతున్నాడు

దేవరకొండ జూలై 17 వార్త మిర్రర్ : తెలంగాణ వాదులు భయపడుతున్నదే నిజం అవుతున్నదని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో గురువారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ఏపీకి దారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ ఏ నీళ్ల కోసమైతే పోరాడారో ఆ నీళ్లను రేవంత్ రెడ్డి ఏపీకి కట్టబెడుతున్నారని మండిపడ్డారు. మన నదులు మనకు కాకుండా చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. ముందు ఢిల్లీకి వెళ్లేది లేదన్న రేవంత్ రెడ్డి.. అక్కడి నుంచి వచ్చిన ఒక్క ఫోన్ కాల్‌తో హుటాహుటిన పయణమయ్యాడని విమర్శించారు. హోటల్లో ఉండి రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాడని చెప్పారు. జలవివాదాలపై కమిటీ అని తెలంగాణలో, గోదావరి-బనకచర్లపై కమిటీ అని ఏపీ ఎడిషన్‌లో పెట్టారని చెప్పారు. తెలంగాణకు చేస్తున్న ద్రోహమేమిటో తెలుసుకోవడానికి ఇదొక్కటి చాలన్నారు. రేవంత్ తెలంగాణ ప్రజలకు మోసం చేస్తున్నాడో, చంద్రబాబు ఏపీ ప్రజలకు ద్రోహం చేస్తున్నాడా ఈ వార్తపై చర్చతో తేలిపోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై బూతులు కాదు.. కాంగ్రెస్ నేతలు ఈ అంశంపై మాట్లాడాలి. తెలంగాణ సోయి, తెలంగాణ ఆత్మలేని వాళ్ల పాలన నడుస్తోందని తాము మొదట్నుంచి చెబుతున్నది నిజమైంది. సీఎం ఎవరికి భయ పడుతున్నాడు, ఎందుకు భయపడుతున్నాడో?.ఒక్క ఫోన్ కాల్‌కు భయపడుతాడా? తెలంగాణ ప్రజలు రేవంత్‌కు అధికారం ఇచ్చింది చీకటి ఒప్పందాలు చేసుకోవడానికా?. బనకచర్లపై ఇంత పచ్చి అబద్ధం మాట్లాడిన రేవంత్‌కు సీఎం పదవిలో కొనసాగే అర్హత లేదు. అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌కు డిమాండ్ చేయకుండా నిన్నటి మీటింగ్‌కు



సీఎం ఎందుకు వెళ్లాల్సి వచ్చింది?. నీ ఒక్కడి పదవి కోసం కోట్లాది ప్రజల హక్కులను బలి పెడతావా?. ఎందుకు భయపడుతున్నావ్ రేవంత్ రెడ్డి, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందని భయపడ్తున్నావా?. తన తప్పు కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి మళ్లీ కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి డైవెర్షన్ రాజకీయాలకు తెర తీసే అవకాశముంది అని వారు తెలిపారు.గోదావరి నదిని ఏపీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. కాళేశ్వరం, మేడిగడ్డ దగ్గర పంపులు ఆన్ చేయకుండా గోదావరి జలాలను కిందకు వదిలే కుట్రను రేవంత్ ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నారు. చంద్రబాబుకు వంత పాడుతూ బీజేపీ నేతలు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, నాయకులు తదితరులు ఉన్నారు..

## ప్రజా కళాకారుడు పల్లె నర్సింహాను
## సత్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ జూలై 17 వార్త మిర్రర్ : దేవరకొండ ప్రాంతం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహా కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమించిన ప్రముఖ ప్రజాకళాకారుడు ,రచయిత లిపల్లె నర్సింహ ను దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో పల్లె నర్సింహను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. నీరు పేద కుటుంబానికి చెందిన పల్లె నర్సింహా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఊరూరున జరిగే సమావేశాలు భహిరంగ సభలలో ,రాష్ట్ర స్థాయిలో పల్లె నర్సింహా పాట ఒక ప్రత్యేకత మరియు కళారంగం సమస్యల పరిష్కారం కోసం , సమాజ మార్పుకోసం నిరంతరం పాటలు పాడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్న ప్రజా కళాకారుడు ,తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ను ప్రభుత్వం గుర్తించడం మంచి పరిణామం అని కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పల్లె నర్సింహా మాట్లాడుతూ...సలహా మండలి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి సిపిఐ నాయకులు ,ప్రజాసంఘాలకు ధన్యవాదములు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ,నేటి యువత గంజాయి ,డ్రగ్స్ ,మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ,నేటియువతను చైతన్యం చేయవలసిన అవసరం ఉన్నదని , గంజాయి , డ్రగ్స్ అంతం కోసం పాటల ద్వారా గ్రామాలలో పట్టణంలో అవగాహన కల్గించి,యువతలో మార్పుకు కృషి చేస్తానని పల్లె నర్సింహా అన్నారు.



## త్రినిటీ విద్యాసంస్థలలో ప్రపంచ ఎమోజీ దినోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 16 : ప్రపంచ ఎమోజీ దినం సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని త్రినిటీ విద్యాసంస్థలలో అప్పర్ కేజీ విద్యార్థినీ విద్యార్థులకు ఆహ భావాలు ఏ విధంగా ముఖ కావలికలతో తెలుపాలో నేర్పించి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల ఎమోజి అనగా సంక్షిప్తంగా మన భావాలను ఎదుటి వారికి తెలుపడాన్నే ఎమోజి అంటారు. ముఖ కవళికలలో ఆహాభావాలను,భావోద్వే గాలను నేర్చుకొని తెల్పడంలో ఉన్న సంతోషాన్ని చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించడం అబ్బురంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చిరునవ్వు, వేడుకల సంబరాలు,ఆనంద భాష్పాలు,పగలబడి నవ్వడం,విచారం,బాధ నోరు మెదపకపోవడం,కోపం,చిరాకు,ఆలోచించడం,ఏడవడం, బిగ్గరగా ఏడవడం, రుచిగా ఉందని తెలపడం,సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కడం, నిద్రపోవడం,చిలిపితనం సిగ్గు పడడం లాంటి భావాలను ముఖ కవళికలతో ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థుల కు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ కేవీ బిక్షృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భావోద్వేగాలను నేర్పిన సమన్వయకర్తలు లోవకుమారి, పూజిత, సుమలత, భార్గవి, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు..



## జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ ఇండియా నేషనల్ చైర్మన్‌గా మురారి స్మిత

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జులై 17... జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ అండ్ ఉమెన్స్ వెల్ఫేర్ ఉమెన్స్ వింగ్ నేషనల్ చైర్మన్ గా తార్నాక కు చెందిన మురారి స్మిత గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఏసీపీ జైపాల్ రెడ్డిని ఆమె గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మురారి స్మిత మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై తాను నిరంతరం పోరాడుతానని హామినిచ్చారు. 2025 నుంచి 2037 వరకు తాను ఈ పదవిలో ఉంటానని చెప్పారు.



## భూమిని లాక్కుంటున్నారు..న్యాయం చేయండి అంటూ పురుగుల మందు డబ్బా, పెట్రోల్ బాటిల్లతో దళిత కుటుంబం సబ్ కలెక్టరేట్ ముందు ఆందోళన

మిర్యాలగూడ, జులై 17:-( వార్త మిర్రర్) : ఓ బ్యాంకు ఉద్యోగి అధికారుల అండతో తమ భూమిని ఆక్రమిస్తున్నాడంటూ అడవిదేవులపల్లి మండలం మొలకచర్ల గ్రామానికి చెందిన దళితులు దైద శ్రీనివాస్, దైద రమణ మరికొందరు కుటుంబ సభ్యులతో కలిసి మిర్యాలగూడ పట్టణం సబ్ కలెక్టరేట్ గేట్ ముందు పురుగుమందుల డబ్బాలు, పెట్రోల్ బాటిల్ తో న్యాయం చేయాలంటూ బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 158/153లోని ప్రభుత్వ భూమిలో ఏళ్ల తరబడి తాము కబ్జాలోఉన్నామని, భూమిపై గతంలో వైయస్ రాజశేఖర్రెడ్డి సిఎంగా ఉన్న సమయం లో తమకు పట్టాలు కూడా వచ్చాయన్నారు. కాగా తమ పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసిన బ్యాంకు ఉద్యోగి రామకోటి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ రాత్రి వేళల్లో యంత్రాల సహాయంతో పొలం సరిహద్దులు చెరిపేస్తూ కబ్జా చేస్తున్నాడు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అడవిదేవులపల్లి తహసిల్దార్ కబ్జాదారునికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సర్వే చేసి రామకోటికి అనుకూలంగా రిపోర్ట్ ఇస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం గేటు ముందు బైఠాయించడంతో సమాచారం అందుకున్న ఎఎస్ఐ బిక్షం, పోలీసులు, మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్, సీనియర్ అసిస్టెంట్ మతీన్ లు ఆందోళనకారులతో మాట్లాడి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

సంస్థాన్ నారాయణపూర్ జూలై 17:( వార్త మిర్రర్) నారాయణపురం గ్రామానికి చెం దిన క్రిష్టం పార్వతమ్మ కొద్దిరోజుల క్రితం మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో గురువారం దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న సహకారంతోగ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, నాయకులు పాశం కృష్ణ,రాసాల వేంకటేష్,గుండమల్ల సతీష్ ,శికిలమెట్ల ప్రభాకర్,ఉప్పల ఆంజనేయులు, చిలువేరు ముత్యాలు,జక్కిడి యాదిరెడ్డి, మందుగుల సాయి కిరణ్ ,చిలువేరు కృష్ణయ్య, బోయ కుల సంఘ పెద్దలు బోయిని ఎట్టయ్య, గుజ్జుల మునయ్య, భూపని సంజీవులు, భూపని నరసింహ, భూపని రాములు,భూపని మల్లేష్, క్రిష్టం నవీన్ పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ నిష్క్రమణ సామాజిక న్యాయ ఉద్యమాలకు తీరని లోటు

### దాసు సురేశ్,వ్యవస్థాపక అధ్యక్షులు -బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : గత మూడు దశాబ్దాలుగా బీసీ, సామాజిక న్యాయ ఉద్యమాలలో చురుకుగా పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో సైతం తనదైన విశిష్ట పాత్రను పోషించిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.బీసీ ఉద్యమం తెలంగాణ రాష్ట్రంలో ఊపు అందుకోవడానికి ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ప్రముఖమైన పాత్రను పోషించారని కొనియాడారు. బీసీ రేజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ మనవడిని తెలంగాణ రాష్ట్రానికి పలుమార్లు తీసుకువచ్చి బీసీ నాయకులలో ఉద్వేగాన్ని, బీసీల ఉద్యమాలపట్ల ఆసక్తిని రేకెత్తించిన వైనాన్ని ఆయన కొనియాడారు. అన్ని కులాలను, వర్గాలను, అట్టడుగు జాతులను సైతం కలుపుకొని రాష్ట్రస్థాయిలో,దేశ స్థాయిలో సామాజిక న్యాయ సాధన ఉద్యమాన్ని బలోపేతం చేయాలన్నదే ప్రభంజన్ యాదవ్ ఆకాంక్ష అనీ , వారి ఆకాంక్షలకు అనుగుణంగా వారు చూపిన బాటలో ముందుకెళ్లి వారి ఆశయాలను కొనసాగిస్తామని దాసు సురేశ్ పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో బీసీల నాయకత్వాన్ని ఇమ్మడింపజేసి బీసీ రాజ్యాధికారాన్ని సాధిస్తామని, తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి ఆకాంక్షను త్వరలోనే సాధ్యం చేస్తామని, అదే ప్రభంజన్ యాదవ్ కు తాము ఇచ్చే ఘన నివాళి అని దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## బిజెపి సీనియర్ నాయకులు కాశమల్ల రాములు అనారోగ్యం తో మృతి

### ఆర్థిక సహాయం అందించి మృత దేహానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

వార్త మిర్రర్ నల్గొండ జిల్లా ప్రతినిధి%ౕ.తుమ్మలపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాశమల్ల రాములు అనారోగ్య కారణాలతో మరణించగా బిజెపి నాయకులు వారి మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాములు కుటుంబ సభ్యులను ఓదార్చి మండల మరియు పట్టణ బిజెపి నాయకుల సహకారంతో 40,116/-రూపాయలు మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు చేతుల మీదుగా దహన సంస్కారాల కోసం రాములు భార్య కు అందజేశారు.రాములు కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, మాజీ సర్పంచ్ బొబ్బల మురళీ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, రావిరాల శ్రీను, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని నాగార్జున, యువ మోర్చా రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, మండల కార్యదర్శి దాసరి శంకర్, బూత్ అధ్యక్షులు పుల్కరం నాగరాజు, నాయకులు ఎత్తపు పరమాత్మ రావు, జక్కలి నాగరాజు, జెర్రిపోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట ఎంఎంటిఎస్

## 2025- 26 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్ల మంజూరు

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,దాదాపు గత 10 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఘట్కేసర్ నుండి యాదగిరి గుట్ట వరకు (ఎం ఎం టి ఎస్) సమస్యను పార్లమెంట్ లో కొట్లాడి మొత్తం 412 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వమే భరించే విధంగా ఒప్పించి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్లు మంజూరు చేపించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు



## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో

## మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన క్రిష్టం పార్వతమ్మ కొద్దిరోజుల క్రితం మరణించగా నిరుపేద కుటుంబం కావడంతో గురువారం వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,నాయకులు పాశం కృష్ణ,రాసాల వేంకటేష్,గుండమల్ల సతీష్ ,శికిలమెట్ల ప్రభాకర్,ఉప్పల ఆంజనేయులు,చిలువేరు ముత్యాలు,జక్కిడి యాదిరెడ్డి, మందుగుల సాయి కిరణ్ ,చిలువేరు కృష్టయ్య, బోయ కుల సంఘ పెద్దలు బోయిని ఎట్టయ్య, గుజ్జుల మునయ్య, భూపని సంజీవులు, భూపని నరసింహ, భూపని రాములు,భూపని మల్లేష్, క్రిష్టం నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షుడుగా కాటం క్రాంతి గౌడ్

ఎల్బీనగర్,17 జులై,:వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా కాటం క్రాంతి గౌడ్ ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన క్రాంతి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి జాతీయ భావాలతో 30 సంవత్సరాలుగా ఏబీవీపీ నుండి ఆర్ఎస్ఎస్, బీజేవైఎం, ఓ బి సి మోర్చా, బిజెపి పార్టీలో అనేక పదవులు నిర్వహించిన తనకు డివిజన్ అధ్యక్షునిగా నియమించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని గుర్తు చేశారు. పార్టీని డివిజన్లో మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడుతానని గుర్తు చేశారు. తనకు పదవి రావడానికి అన్ని విధాల సహకరించిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డికి, ఎన్నికల ప్రబరి సుభాష్ చందర్ జి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అంజన్ కుమార్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# అర్హులైన పేదలందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి%ౕ గత నాలుగు సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న అర్హత కలిగిన ఆసరా పెన్షన్ దారులందరికీ వెంటనే మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం నల్గొండ పట్టణ సెంటర్ బాధ్యుల సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 నుండి గత ప్రభుత్వ కాలంలో రెండు సంవత్సరాలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 20 నెలల నుండి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదని అన్నారు. అర్హత కలిగిన వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బోదకాలు, టి బి వ్యాధిగ్రస్తులు, కల్లుగీత, చేనేత వృత్తిదారులు వందలాదిమంది దరఖాస్తులు పెట్టుకొని కొత్త పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లు 4000ను 6000 లకు 2000 ను 4000 లకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపు అమలు చేస్తామని వాగ్దానం చేసి 20 నెలలు గడిచిపోయిన అతిగతి లేదని అన్నారు. మహిళలకు 2500 ఇస్తామని మహాలక్ష్మి అని పథకం పెట్టి విస్మరించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆసరా పెన్షన్లు కొత్తవారికి ఇస్తూ అన్ని రకాల పెన్షన్లను ఇచ్చిన హామీ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలో ఆసరా పెన్షన్ల సమస్యపై నల్గొండ పట్టణంలో అన్నీ వార్డులలో సర్వేలు నిర్వహించి ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం ,పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి ,మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# కెటిఆర్.. ఫ్రస్టేషన్ లోపల పెట్టుకో..

**రీకాల్ కాదు.. కాంగ్రెస్ సర్కారు రీఎలక్ట్**

**భాష.. రాజకీయాలు మార్చుకోండి..**

**రాజకీయాల్లో పరుష పదజాలానికి బ్రాండ్ అంబాసిడర్లు**

**రూ.42వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఎగ్గొట్టిండ్రు**

**రూ.7 లక్షల కోట్ల అప్పు వదిలేసిపోయిండ్రు**

**అందిన కాడికి అమ్ముకుని పరారయిర్రు**

**బీఆర్ఎస్ దోచుకున్న డబ్బు రికవరీ చెయ్యాలి**

**నుంచి ఒక్క లేఖ రాస్తే**

**అసెంబ్లీలో చర్చ పెట్టించే బాధ్యత నాది..**

**చర్చించుకుందాం.. నిజాలు చెబుదాం**

**నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి**



మిర్యాలగూడ జూలై 17:-( వార్త మిర్రర్) మిత్రమా కేటీఆర్ ఫ్రస్టేషన్ లోపల పెట్టుకో.. ప్రజల మీద చూపెడితే సహించబోరని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. గురువారం ఆయన కార్యాలయం నుండి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. మీ అహంకారపూరిత మాటలపై మీరే సర్వే చేయించుకో ప్రజల్లో ఎంత చులకనయ్యారో తేలుతుందన్నారు. రాజకీయాల్లో పరుష పదజాలానికి బ్రాండ్ అంబాసిడర్లు అయ్యారని , లీడర్లు కావాలనుకునేటోళ్లకు బూతులు, పిచ్చి వాగుడును ట్రెండ్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ రీకాల్ పెట్టడం కాదు కాంగ్రెస్ సర్కార్ మళ్లీ మళ్లీ రీఎలక్ట్ అవుతుందని, ఆ దిశగా కాంగ్రెస్ సర్కార్ పాలన సాగిస్తుందని గుర్తు చేశారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇస్తూ గురుకులాలకు ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారని, మీరు దిగిపోయే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తీయించింది మీరు కాదా? అని ప్రశ్నించారు. రూ.42వేల కోట్ల పెండింగ్ బిల్లులు వదిలేసిపోయారని, అందినకాడికి అమ్ముకుని పరారైన సంగతి మర్చిపోయారా? అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంకా మెతకగా వ్యవహరిస్తున్నారని, ఇకనైనా బీఆర్ఎస్ దొంగలు దోచుకున్న డబ్బును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ లీడర్లు దోచుకుని తిన్నారని మాటిమాటికి అనడం కంటే బీఆర్ఎస్ దోచుకుని తిన్న లెక్కలు ప్రజల ముందు పెడితేనే నిజానిజాలు ఎంటో తెలుస్తాయని వివరించారు. ఫామ్‌హౌస్‌లో చర్చకైనా రెడీబీఆర్ఎస్ లీడర్లు ఒకరేమో ప్రెస్‌క్లబ్ అంటరు ఇంకొకరు మేడిగడ్డ కాడ మరొకరు నాగార్జునసాగర్ సందులళ్ల, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద అంటూ గప్పాలు కొడుతున్నారని ఎంపీ రఘువీర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇలాంటి టైమ్ వేస్ట్ ముచ్చట్ల కంటే నిజంగా చర్చకు రావాలంటే బీఆర్ఎస్ శాసనసభ పక్షం నుంచి ఒక్క లేఖ రాయండని సూచించారు. శాసనసభలో చర్చ పెట్టించే బాధ్యత నేనే తీసుకుంటానని క్లారిటీ ఇచ్చారు. ఒకవేళ కేసీఆర్ ఆరోగ్యం సహకరించకపోతే మేమే ఫామ్‌హౌస్‌కు వచ్చి అక్కడే మీడియా సమక్షంలో చర్చించి తేల్చుకుందామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నాయకులు దొంగలెక్క దిక్కుకొకడు పోయి వస్తవా..? రావా.. అంటూ సవాల్ విసరడం సిగ్గు చేటని, నిజాలు చెప్పే దమ్ము లేనప్పుడు సవాళ్లు ఎందుకని ప్రశ్నించారు.దేశంలో అత్యధికంగా ఇరిగేషన్ సాగు సాగర్‌లోనేమాజీమంత్రి జగదీష్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రఘువీర్ రెడ్డి చెప్పారు. 40 ఏండ్లు నాగార్జునసాగర్ నియోజకవర్గానికి జానారెడ్డి గారు ఏం చేశారంటూ అడిగారని, ఒకసారి జానారెడ్డి ఏం చేశారో పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. దేశంలోనే అత్యధికంగా నీటిపారుదల ప్రాజెక్టుల కింద సాగవుతున్న భూమి నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే అత్యధికమని తేల్చిచెప్పారు. పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలనీ మీ మాటలకు ప్రజలు నవ్వుకుంటారని ఎద్దేవా చేస్తు జగదీష్ రెడ్డికి సవాల్ విసురుతున్నామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నియోజకవర్గాల వారీగా లెక్కలు తేలుద్దాం రండి చర్చ పెట్టి ప్రజలకు నిజాలు చెబుదామని పిలుపునిచ్చారు. కాళేశ్వరం కూలిపోయింది నిజం కాదా? యావత్ తెలంగాణ ప్రజలు చూసింది నిజం కాదా? మళ్లీ బీఆర్ఎస్ నీళ్లు నింపండి అంటూ కొత్త రాగం అందుకుందన్నారు. నీళ్లు నింపితే ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోతుందని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చిందని, ఏకంగా 45 గ్రామాలు ప్రాజెక్టు నీటికి నామరూపాల్లేకుండా కొట్టుకుపోతాయని చెప్పారని గుర్తు చేశారు. ఇది ఫాస్ట్ యుగమని, ప్రజలకు జరిగేవన్నీ తెలుసని, చేసిన పాపం పనులను సైతం ధైర్యంగా చెప్పుకోవడం మీకే చెల్లుబాటవుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీకిందేమీ లేదని, ఎంపీ ఎన్నికల్లో జీరోనని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మొత్తం కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.బేసిన్ లేవ్ బేషజాలు లేవన్నది కేసీఆర్ కాదా?గతంలో బేసిన్ లేవ్ బేషజాల్లేవ్ రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పింది కేసీఆర్ కాదా? అని రఘువీర్ రెడ్డి నిలదీశారు. 3వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతుందని, తీసుకెళ్లండని చంద్రబాబుకు చెబితేనే బనకచర్ల ప్రాజెక్టు మొదలుపెట్టారని క్లారిటీ ఇచ్చారు. మాట మార్చడంలో బీఆర్ఎస్ లీడర్లకు కనీసం సిగ్గు అన్పించడం లేదా? అంటూ చురకలు అంటించారు. జగదీష్ రెడ్డి కాంగ్రెస్ స్వయంకృతాపరాధం వల్లే 2వేల ఓట్లతో గెలిచారని గుర్తు చేశారు. జగదీష్ రెడ్డి మూడుసార్లు గెలిచినా 30 శాతం ఓట్లు దాటలేదని, మీరు గెలిచేందుకు కేసీఆర్ కారణం కాదన్నారు. సంకినేని వెంకటేశ్వరరావు పోటీ చేసిన ప్రతిసారి 30 వేల నుంచి 40 వేల ఓట్లు పట్టుకుపోవడం వల్లే జగదీష్ రెడ్డి గెలిచారని, సంకినేని ఫొటో ఇంట్లో పెట్టుకోవాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 50వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సీటు బిఆర్ఎస్ కు రాదన్నారు. ఇప్పటికైనాభాషవ్యవహారంమార్చుకోవాలని హితవు పలికారు.

## ప్రధాని మోడీ కి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవుకు ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఎం ఎం టి ఎస్ విస్తరణ పనులను ప్రారంభించడానికి ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రైల్వే అభివృద్ధికి 100 కోట్లు తక్షణ ఆమోదంతో మొత్తం 412 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆమోదించినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చౌటుప్పల్ మండలం భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ నాటి మల్లేష్ గౌడ్



## వనస్థలిపురం భాష్యం స్కూల్ లో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

ఎల్బీనగర్,17 జూలై : వనస్థలిపురం భాష్యం స్కూల్ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత, కొత్త చిన్నారులను కలిసి మెలిసి ఉత్సాహంగా, ఉల్లాసంగా నృత్యాలు చేసి పలు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతలకుంట పల్లవి గార్డెన్లో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ కే. సుజాత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించార. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త విద్యార్థులు తేలికగా ఇతర విద్యార్థులతో కలిసిపోయి కొత్త అలవాటు పడడానికి ఈ వేడుకలు ఉపయోగ పడతాయని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఎంతో అవసరమని, వాటి వల్ల మానసిక వికాసం శారీరక దారుఢ్యం పెరుగుతుందని గుర్తు చేశారు. విద్యతో పాటు చిన్నారుల శారీరక మానసిక వికాసానికి తమ విద్యా సంస్థలో అధిక ప్రాధాన్యం ఇస్తామని సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆశీస్సులు అందజేశారు. లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ హేమ మాట్లాడుతూ బావి భారత పౌరులుగా దేశ గౌరవాన్ని పెంచే వారిగా నేటి బాలలు ఎదగాలని ఆకాంక్షించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, సీఈవో చైతన్య, జె డి ఓ అంకం రావులు నూతన విద్యార్థిని విద్యార్థులకు తమ ఆశీస్సులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున ప్రయాణం.. దారి ప్రక్కనే బావి

వార్త మిర్రర్ మల్యాల ప్రతినిధి (జూలై 17): నూకపెల్లి నుంచి మద్దుట్ల వెళ్లే మార్గంలో ఎల్లమ్మ గుడి సమీపంలో రహదారి పక్కనే ఉన్న బావి ప్రమాదకరంగా ఉంది. మూల మలుపు సమీపంలోనే బావి ఉండగా ఈ మార్గం మీదుగా వెళ్లే వాహనదారులకు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు. కొత్తగా వచ్చే వారు అదుపుతప్పి అందులో పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. బావి సమీపంలో రక్షణ గోడ నిర్మిస్తే బాగుంటుందని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.






## డి వై ఎఫ్ ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర ను జయప్రదం చేయండి

### డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ ,గంజాయి ,బెట్టింగ్ మరియు లోన్ యాప్ లను అరికట్టాలని జులై 24 న నకరేకల్ లో ప్రారంభమై ఆగస్టు 02 న మిర్యాలగూడ వరకు జరిగే సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. గురువారం దొడ్డి కోమరయ్య భవన్ లో సైకిల్ యాత్ర కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోనే అతిపెద్ద యువజన సంఘం ఉందన్నారు. అట్లాంటి డివైఎఫ్ఐ నేడు యువతను పట్టిపీడిస్తు బానిసలు చేస్తున్న గంజాయి ,డ్రగ్స్ మరియు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు . దేశంలో యువత నేడు పలు రకాల వ్యసనాలకు బానిసలు అవుతు సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని అన్నారు. యువతలో మార్పు తీసుకురావడం కోసం ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు వడ్డ గాని మహేష్, కట్ట లింగస్వామి నాయకులు బి లింగరాజు, అలివేలు, ఎన్ నాగయ్య, జి మహేష్, ఎం కిరణ్, వై యాదగిరి, జి రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి




మిర్యాలగూడ జూలై 18:- (వార్త మిర్రర్) వానకాలం సరైన సీజన్ అని ప్రస్తుతం నాట్లు వేస్తే దిగుబడి మంచిగా వస్తుందని నాగార్జునసాగర్ ఎడమ కాలవ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యాంలో 560 అడుగుల నీటి మాత్రం ఉందని, అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు విడుదల చేశారనీ ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని, నారు మడులు వేసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలో వర్షాభావం వల్ల చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్లయితే ఆయకట్టు పరిధిలో రైతులు కొంతమంది నార్లు పోసుకుంటారని కొంతమంది నాట్లు వేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయాలని షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన కల్తీ లేని నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకున్నందుకు పెట్టుబడులకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా చూడాలీ

**ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలి**

**ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష**



మిర్యాలగూడ , జూలై 17:-( వార్త మిర్రర్)ఇందిరమ్మ ఇండ్ల విషయంలో జిల్లా స్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రౌండింగ్ మొదలుకొని ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పూర్తి పారదర్శకత ప్రదర్శించాలని చెప్పారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, దామరచర్ల మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎంపీడీఓ, తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని, ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిలలో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వారి ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని, ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీఓ, గృహ నిర్మాణ ఏఇలు ఉన్నారు.



# చెత్త రాహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం.

## మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 17.చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుదామని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ప్రజలను కోరారు. గురువారం కోరుట్ల మున్సిపల్ లోని 16 వార్డులో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ తడి పొడి చెత్తను వేరుచేసి వార్డులోకి వచ్చే చెత్త బండికి ఇవ్వాలని కోరారు. చెత్తను రోడ్లపై మురికి కాల్వలలో వేయకూడదని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా తడి పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ జగదీశ్వర్, ఆర్ పి పావని, బలిజ శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### పాసైన పదోతరగతి విద్యార్థుల అపార్ పుట్టిన తేది సమస్యలను పరిష్కరించాలి

### టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 17: అపార్ ఐడి ల జనరేషన్ నేపథ్యంలో విద్యార్థుల పేర్లు, పుట్టిన తేదిలు మార్పులు చేర్పులకు ప్రభుత్వం అనుమతించడంతో సంబంధిత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల అభీష్టం మేరకు అడ్మీషన్ రిజిష్టర్ లో, యూడైస్ లో అవసరమైన పదవ తరగతి, అన్ని తరగతుల విద్యార్థుల పుట్టిన తేదీలు పేర్లు మార్పులు చేసి అట్టి వివరాల అప్ డేట్ కై సంబంధించిన రికార్డుల ధృవీకరణ పత్రాలు సంబంధింత మండల, జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా లో యస్.యస్.సి బోర్డు హైదరాబాద్ కు పంపించారు. అందులో కొందరివి అప్ డేట్ కావడం, మరి కొందరివి కాకపోవడంతో పదవ తరగతి పాసైన విద్యార్థుల ఆన్ లైన్ మెమో లో పాత పుట్టిన తేది లు రావడంతో వారు ఇంటర్ తదితర పై చదువుల అడ్మీషన్ లో సమస్యలు తలెత్తుతున్నాయి. ఇట్టి విషయమై మా సంఘ పక్షాన గత జూన్ ఒకటి, రెండున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, విద్యశాఖ హైదరాబాద్ కుమేయిల్ ద్వారా వినతి సమర్పించినప్పటికిని ఇప్పటి వరకు వరకు ఎలాంటి పురోగతి లేకపోవడంతో ముఖ్యమంత్రి కి, అట్టి కాపీలను మరొక సారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యశాఖకు మేయిల్ , రిజిష్టర్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపినట్లు, విద్యార్థులకు తక్షణ న్యాయం చేయాలని టి.వై.ఎం.ఎస్.ఈ. యు రాష్ట్ర శాఖ పక్షాన కోరినట్లు రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.



### పాఠశాల ఆవరణలో సొంత డబ్బులతో మొరం పోయించిన గ్రామ నాయకులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 17: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీపూర్ నందు మైదానంలో వర్షం నీరు ఆగి విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలుపగా వెంటనే స్పందించి 3 టిప్పర్ల మొరాన్ని గ్రౌండ్ నందు పోయించామని, నీరు ఆగే స్థలాన్ని చదును చేస్తమని తెలిపిన మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఎర్రవేని రవి, కాటం బాయ్, ఎంబారి వెంకటేష్, ఎర్రవేణి లక్ష్మణ్. ఈ సందర్భంగా వీరికి ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.



# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 52 మంది బోధనేతర సిబ్బందికి పదోన్నతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 17.... ఉస్మానియా విశ్వవిద్యాలయం 52 మంది బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించింది. అటెండర్ ఉద్యోగుల నుంచి ల్యాబ్ అటెండెంట్ హోదాలకు పదోన్నతులు పొందిన ఉద్యోగులు పరిపాలనా భవన్ లోని సెనెట్ హాల్ లో ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం చేతులమీదుగా ఉత్తర్వులను అందుకున్నారు. విశ్వవిద్యాలయాల నియమాల ప్రకారం, సమగ్రంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో నిష్పాక్షికంగా, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉద్యోగులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులు తమ వృత్తి జీవితంలో మైలురాయిగా పేర్కొన్నారు. తమ వృత్తిని మరింత నిబద్ధతతో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య ఎస్. జితెందర్ కుమార్ నాయక్, జాయింట్ రిజిస్ట్రార్, ఫైనాన్స్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.




### ఆషాడ బోనాల జాతర

### పండగ వాల్ పోస్టర్ ను విడుదల చేసిన అర్కర వేణుగోపాల్ రావు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 7 ... ఆషాడ బోనాల జాతర పండగ సందర్భంగ వాల్ పోస్టర్ ను విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అర్కర వేణుగోపాల్ రావు టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి టీపీసీసీ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి మాజీ కార్పొరేటర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు



### గంజాయి వాడకంపై దుష్పరిణామాలు...

### సీసీటీవీ కెమెరా లపై లాలాగుడా పోలీసుల అవగాహన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 17... లాలాపేట్ జనప్రియ అపార్ట్మెంట్ లైన్ ఏరియా సమీపంలోని లాలాపేట్ బ్రిడ్జి వద్ద లాలగూడా పోలీసులు గురువారం ప్రజలకు నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజల సహకారం అవసరమని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సీసీటీవి కెమెరాల ఉపయోగాలపై, అత్యవసర సమయంలో 100 డయల్ ఉపయోగల గురించి మహిళలపై వేధింపులు, సైబర్ క్రైమ్ గంజాయి వాడకంపై జరిగే పరిణామాలపై ఎస్ఐ అమరసింగ్ ప్రజలకు అవగాహన కల్పించారు.



# భారత రాజ్యాంగం చాలా గొప్పది ఎంఎల్ఏ బిఎల్ఆర్

మిర్యాలగూడ ,జూలై 1 7:- (వార్త మిర్రర్) ప్రపంచ రాజ్యాంగలలో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు.గురువారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లాడతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నదని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను ప్రతి ఒక్కరూ చదవి అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దాస్యనాయక్, బాలోజి నాయక్ పాల్గొన్నారు.



### ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్


మిర్యాలగూడ జూలై 17:-( వార్త మిర్రర్) ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని బీసీ రిజర్వేషన్ విషయంలో ఎందుకు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ప్రాంత బీజేపీ యంపిలు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఎర్రవెల్లి దుర్గయ్య, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, నక్క నాగరాజు, దోనేటి శేఖర్, సైదులు యాదవ్ పాల్గొన్నారు



### తెలంగాణ చౌరస్తా జెడ్పి రోడ్లో ఏబి ఫిల్లింగ్ స్టేషన్ నీ

### ప్రారంభించిన ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్,17 జులై:బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ చౌరస్తా జెడ్పి రోడ్లో నూతనంగా నెలకొల్పిన ఏ.బి.ఫిల్లింగ్ స్టేషను మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ వి కృష్ణ ప్రసాద్, కార్పొరేటర్లు సుజాత నాయక్, లచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, భవాని ప్రవీణ్, నిర్వాహకులు అయిలేని యాదగిరి రావు, సాయి కుమార్, నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సత్యంచారి, చంద్రశేఖర్ రెడ్డి, బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, ఐలేని నర్సింహారావు,రవి ముదిరాజ్,జక్కిడి రఘువీర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలి

## .యేలిమేటి అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 7 ... మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపాలిటీ బాలాపూర్ లో బోనాల ఉత్సవం లో మహంకాళి అమ్మ తల్లి,పోచమ్మ తల్లి,రేణుక ఎల్లమ్మ తల్లి,కట్ట మైసమ్మ తల్లి ని కుటుంబ సమేతంగా పాల్గని అమ్మ వారులకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయ నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని ప్రజలందరూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గోల్కొండ సత్తయ్య, రవీందర్ బాబు, ఎల్లయ్య,అంజయ్య తధితరులు పాల్గొన్నారు



# బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 7 ... మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో జరిగిన ఆషాడమాసం అమ్మవారి బోనాల ఉత్సవాల్లో లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల కష్టాలను తలచుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ, ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీలను ఒక్కటైనా నెరవేర్చలేదు. ప్రజల్ని మోసం చేయడం కొనసాగిస్తోంది. మరోవైపు వర్షాభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమ్మవారి ఆశీస్సులతో వర్షం కురిపించి, రైతులకు ఉపశమనం కలిగించాలని" వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీనియర్ నాయకులు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజి రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, తిమ్మిని గిరేష్, మున్నా మామ, వంగేటి అశ్విన్ రెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్, మోర కృష్ణ మహేశ్వరం నియోజకవర్గంలో నుంచి నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య కు ఘనంగా సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 17 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నర్సయ్య కు జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సేషన్స్ జడ్జ్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటిగా ఇటిక్యాలకు వచ్చిన సందర్భంగా గ్రామ సేవా సమితి మరియు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరితో కలిసి మెలిసి ఉండేవారని, నరసయ్య అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కావడం ఆ గ్రామానికి ఎంతో గర్వకారణమని కొనియాడారు. అలాగే ఆయన మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , పిఏసీ ఛైర్మెన్, స్థానిక శాసనసభ్యులు అరికపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంతివనంలో నూతన హంగులతో 10వ బ్రాంచ్ ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బోకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు, సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్కిల్ 21 చందానగర్ లో చైన్ మెన్ లు లేక అక్రమ కట్టడాల జోరు..

మాదాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్ లో విపరీతమైన అక్రమ కట్టడాలు జోరు అందుకున్నవి ఎందువలన అంటే గత నెల 25.06. 2025 నాడు అంటే దాదాపు 22 రోజుల క్రితం ఇద్దరు చైన్ మెన్ లు ఒకేసారి పదోన్నతలు చెంది బదిలీ కావడం జరిగింది వీరి స్థానాలలో ఇంతవరకు ఎలాంటి అధికారులు రాలేరు జోనల్ కమిషనర్ కూడా ఇంతవరకు సర్కిల్ 21 పైన ఆలోచన చేయలేరు అలాగే జోనల్ సి పి కూడా ఇంతవరకు చైన్ మెన్ల గురించి ఆలోచించకపోవడం విడ్డూరం ఎందుకంటే అధికారులు ఎ. సి పి గాని మరియు టి పి ఎస్ లు గాని అనుమతులు లేని అక్రమ కట్టడాల చెంతకు వీరు వెళ్ళలేరు గ్రౌండ్ రిపోర్టు తేలేరు ఇదే అదునుగా అక్రమ నిర్మాణదారులు భారీ ఎత్తుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు జి హెచ్ ఎం సి నిధులకు గండి కొడుతున్నారు తెలంగాణ రాష్ట్రానికి నష్టం ఏర్పడుతుంది కావున నిరంతరం ప్రజల క్షేమమే ఆలోచన చేస్తూ తిరిగే మిద్దెల మల్లారెడ్డి వెంటనే సర్కిల్ 21లో చైన్ మెన్ లను తక్షణమే ఏర్పాటు చేయాలని మీడియా ద్వారా అధికారులను కోరుతున్నారు.

# కర్ణాటక, మహారాష్ట్రల నుంచి డ్రాగన్ పండ్ల వెల్లువ

## ధరలు పడిపోయి నష్టపోతున్నామంటున్న తెలుగు రాష్ట్రాల రైతులు

## రోడ్డుపై డ్రాగన్ ఫ్రూట్ అమ్మకాలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 17 : డ్రాగన్ ఫ్రూట్.. ఒకప్పుడు ఖరీదైన పండు. పోషకాలు ఎక్కువగా ఉంటాయని.. విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. దీంతో కొన్నేళ్లుగా దేశంలోనూ ఈ పంట సాగు పెరిగింది. తెలుగు రాష్ట్రాల రైతులూ అందిపుచ్చుకున్నారు. దీంతో ఒక్కో పండు ధర రూ.200 నుంచి రూ.100 తగ్గింది. ఇప్పుడు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వెల్లువెత్తుతున్న దిగుమతులతో ఈ పండ్ల ధర నాలుగోవంతుకు పడిపోయి తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలుగు రాష్ట్రాల రైతులు వాపోతున్నారు. ఈ మొక్కలను నాటి నాలుగేళ్ల పాటు సంరక్షిస్తే ఆ తర్వాత నుంచి ఏటా పంట చేతికి వస్తుంది. ఎకరాకు 6 టన్నుల వరకూ దిగుబడి వస్తుంది. పంట చేతికి వచ్చేవరకూ రూ.5 లక్షల పెట్టుబడి అవుతోందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 1100, తెలంగాణలో 900 ఎకరాల్లో ఈ పంట సాగు చేస్తున్నారు. రెండు రాష్ట్రాల రైతులూ... నగర శివారులో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న బాటసింగారం పండ్ల మార్కెట్కు పండ్లను తెచ్చి విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటకలలో ఈ పంట సాగు భారీగా పెరగడంతో అక్కడి రైతులూ బాటసింగారం మార్కెట్ కు తెచ్చి తెలుగు రాష్ట్రాల రైతుల కంటే తక్కువ ధరకు ఈ పండ్లను విక్రయిస్తున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాల రైతుల ఉత్పత్తుల విక్రయాలు మందగించాయి. ఈ నేపథ్యంలో బాటాసింగారం మార్కెట్ కు వస్తున్న మహారాష్ట్ర, కర్ణాటక పండ్ల వాహనాలను నిలిపివేయగా... వారంతా నగర శివార్లలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహనాలు పెట్టి ఒక్కో పండును రూ.25కే విక్రయిస్తున్నారు. దీంతో మార్కెట్లోని ఏజెంట్లు సైతం వారి వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తుండడంతో తెలుగు రైతులు తెచ్చిన పండ్ల కొనుగోళ్లు జరగడం లేదు. "కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఈ పండ్ల



వాహనాలను మార్కెట్ కు రానీయడం లేదు. దీంతోపాటు తెలుగు రాష్ట్రాల రైతులు పండించిన పండ్లకు కొనుగోళ్లు పెరిగేందుకు అవసరమైన కార్యాచరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం" అని బాటసింగారం పండ్ల మార్కెట్ కమిటీ ఛైర్మన్ మధుసూదన రెడ్డి తెలిపారు.

### వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, తెలుగు రాష్ట్రాల డ్రాగన్ పండ్ల రైతుల సంఘం

మొదట్లో డిమాండ్ దృష్ట్యా ఎకరానికి రూ.6 లక్షల ఆదాయం వచ్చేది. రూ.5 లక్షల పెట్టుబడి పోనూ ఐదో ఏట నుంచి ఎకరానికి రూ. లక్ష లాభం మిగిలేది. మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ఈ పండ్ల రవాణా మొదలయ్యాక రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల ఆదాయమే వస్తోంది. రూ.2 లక్షలకు పైగా నష్టపోతున్నాం. ఆ రెండు రాష్ట్రాల నుంచి డ్రాగన్ పండ్ల వాహనాలు రాకుండా సరిహద్దుల్లో నిలిపివేస్తే.. ఇక్కడి ఉత్పత్తుల విక్రయాలు పెరిగి లాభాలు వచ్చే వీలుంది. లేకుంటే రెండు రాష్ట్రాల రైతులు నష్టపోతారు. దీనిపై తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవిస్తాం. (తిరుమల శంకర్)

# జూలై 23న జరేగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

## తక్షణమే స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

దేవరకొండ జూలై 17 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) దేవరకొండ డివిజన్ కమిటీ సమావేశం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగినది సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జులై 23న వామపక్ష విద్యార్థి సంఘాల విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నమన్నారు, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందిన్నారు రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్యులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినా తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019–20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుంది. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ




డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు, తక్షణమే ప్రభుత్వ విద్యారంగ సమస్యలు, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు ఈద్దిరాములు, పొట్ల రాకేష్, ఎస్. వినోద్, సిహెచ్ శివ, పి మునేష్, జై చరణ్,ఎమ్.రవి, పి శశి,ఆర్ మహేష్, యోగి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నుంచి రాజస్థాన్ కు రోజువారీ డైరెక్ట్ రైలు సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రం అందజేసిన రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల సభ్యులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 17... అశ్విని వైష్ణవ్, రైల్వేలు, సమాచార అండ్ ప్రసార, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖల మంత్రి, భారత ప్రభుత్వం గురువారం ఢిల్లీలో హైదరాబాద్లో ఉన్న రాజస్థానీ కమ్యూనిటీకి చెందిన వివిధ సంఘాల సభ్యుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వీరిలో హైదరాబాద్ కిరానా మర్చంట్ అసోసియేషన్,మహేశ్వరి సమాజ్ హైదరాబాద్ – సికింద్రాబాద్, కుమావత్ సమాజ్ తెలంగాణ,తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ మహేశ్వరి సభ, అఖిల భారతవర్షియ మహేశ్వరి మహాసభ, హైదరాబాద్ – సికింద్రాబాద్ (జిల్లా) మహేశ్వరి సభ ఇతరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రితో వివిధ సంఘాల సభ్యులు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి రాజస్థాన్కు కొత్త డైరెక్ట్ రోజువారీ రైలు సర్వీసును ప్రవేశపెట్టాలని సభ్యులు అభ్యర్థించారు. రాజస్థాన్ నుండి ఉపాధి, వ్యాపారం, విద్యా ప్రయోజనాల కోసం హైదరాబాద్లో స్థిరపడిన పెద్ద సంఖ్యలోని ప్రజలకు ఈ డైరెక్ట్ రైలు సర్వీసు ప్రయోజనకరంగా ఉంటుందని డైరెక్ట్ రైలు సర్వీసు వారి స్వస్థలాలకు వెళ్లడానికి ఆర్థికంగా, సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా ప్రయాణ అవకాశాన్ని అందిస్తుందని వారు తెలియజేశారు.మంత్రి అశ్విని వైష్ణవ్ హైదరాబాద్ నుండి జోధ్పూర్కు నాందేడ్, అకోలా, ఖాండ్వా, భోపాల్, ఉజ్జయిని, రత్లం, అజ్మీర్ మార్గం ద్వారా ప్రత్యామ్నాయ



మార్గంలో రోజువారీ రైలు సర్వీసును నడపడానికి సాధ్యాసాధ్యాలను వెంటనే పరిశీలించాలని సంబంధిత జోనల్ రైల్వేల (సెంట్రల్ రైల్వే, వెస్ట్ సెంట్రల్ రైల్వే, నార్త్ వెస్ట్రన్ రైల్వే అండ్ వెస్ట్రన్ రైల్వే) అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న బైవీక్లీ , వీక్లీ మరియు ప్రయాణిస్తున్న రైళ్లు రద్దీగా ఉండే అహ్మదాబాద్ మార్గంలో నడుస్తున్నందున, కాచిగూడ నుండి భగత్ కి కోఠి (జోధ్పూర్) వరకు కొత్త డైరెక్ట్ రోజువారీ రైలు సర్వీసును నడపాలనే అభ్యర్థనను అశ్విని వైష్ణవ్ ఆమోదించారు.



# వర్షాకాలపు పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును ఆమోదించాలి: బీసీఎస్ఎఫ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 17..... ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథి గా మాదిగ నవ నిర్మాణం సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్, బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు మాట్లాడుతూ వచ్చే వర్షకాలపు పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం బిల్లును ఆమోదించాలని తెలిపారు.తెలంగాణ ప్రాంత బీజేపీ యంపి లు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి, 9 వ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాద్యత తీసుకోవాలి అని వారు డిమాండ్ చేసారు. తెలంగాణ లో బీసీ రిజర్వేషన్ బిల్లు మీద బీజేపీ పార్టీ వైఖరి ని కూడ తెలియజేయాలి అని వారు తెలిపారు. తెలంగాణ లో బీసీ ఓట్ల తో గెలిచిన మీరు కచ్చితంగా బిల్లును పార్లమెంట్ సమావేశాలలో ఆమోదింపజేయాలి వారు అన్నారు. బిల్లుకు చట్ట బద్దత కల్పిస్తేనే భద్రత ఉంటది అని బీసీ లకు స్థానిక ఎన్నికలలో, విద్యా, ఉద్యోగం, ఉపాధి రంగాలలో 42 శాతం అమలు చేయాలి వారు తెలిపారు. తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ఇంతవరకు బీసీ రిజర్వేషన్ ల పై తమ వైఖరి ని తెలియజేయాలి అని వారు డిమాండ్ చేసారు. ముఖ్యంగా అఖిల పక్ష ఎంపి లతో కలిసి తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్రం ప్రభుత్వం పై ఒత్తిడి ని తీసుకురావాలి అని వారు తెలిపారు. తెలంగాణ లో బీసీ ల గోస, అస్తిత్వం,వారి హక్కుల కోసం జరుగుతున్న యుద్ధం లాంటిది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ నాయకులు నూకల మధు, భూషన్, చందు, శేఖర్, గణేష్, సురేష్, అభిరామ్,సురేష్, శోభన్, అఖిల్, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# ఆషాఢమాస బోనాల సందర్భంగా ఆలయాలకు చెక్కుల పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 7 ... ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వ సలహాదారులు అర్కార వేణుగోపాలరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనాల నిర్వహణ కోసం ప్రభుత్వం నుండి మంజూరైన 47 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వాలు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నాయని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.